
సాక్షి
పశ్చిమగోదావరి

శుక్రవారం । 12 । ఏప్రిల్ । 2024



వైఎస్సార్‌సీపీలోకి చేరికలు

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలన మెచ్చి ఇతర పార్టీల **నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు.** 8లో ▸



దుర్భాషలు సహించబోం

టీడీపీ నేతలు ఇష్టానుసారంగా తమను దూషిస్తే ఇకపై సహించేది లేదని వలంటీర్లు హెచ్చరించారు. పలుచోట్ల వలంటీర్లు రాజీనామాలు చేశారు. 8లో ▸



వాహనాల తనిఖీలు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు కొనసాగుతున్నాయి. నిబంధనలు మీరి నగదు తరలిస్తే సీజ్ చేస్తున్నారు. 8లో ▸

న్యూస్‌రీల్

అభివృద్ధి బాటలో గ్రామాలు

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



దేవలో మహిళకు అభివాదం చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం మండలంలోని దేవ గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్ సాకారం చేస్తున్నారన్నారు. సచివాలయం, వలంటీర్ వ్యవస్థల ద్వారా పాలనను ప్రజల ముంగిటకే తీసుకు వచ్చారన్నారు. అయితే చంద్రబాబు, వారి పార్టీ నాయకులు గోబెల్స్ ప్రచారానికి ఆద్యులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. 2014 నుంచి 2019 వరకూ రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ఏ గ్రామంలో అయినా చిన్న ప్రభుత్వ భవనం నిర్మాణం అయినా చేపట్టారా అని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి గ్రామంలో ప్రభుత్వ భవనాలు, రహదారుల నిర్మాణాలు జరిగాయన్నారు. అభివృద్ధికి మించి ప్రజలకు సంక్షేమాన్ని అందించి ప్రభుత్వం ఆదుకుందన్నారు. గ్రామాల్లో నాటి జన్మభూమి కమిటీలు పందికొక్కుల్లా దోచుకుతిన్నాయన్నారు. అయితే ఇప్పుడు నిస్వార్థంగా సేవలందిస్తున్న వలంటీర్లు, పార్టీ నాయకులపై టీడీపీ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. వారి మాటలు ప్రజలు ఎవరూ నమ్మే స్థితిలో లేరన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి అండగా నిలవడానికి సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయడానికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.

జ్యోతిరావు పూలేకు నివాళి



పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్ తదితరులు

భీమవరం (ప్రకాశంచౌక్): సామాజిక మార్పు కోసం తన జీవిత కాలాన్ని త్యాగం చేసిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే అని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతులు శాఖ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. పూలే చిత్రపటానికి కలెక్టర్ సుమిత్‌కుమార్, జేసీ సీవీ ప్రవీణ్ ఆదిత్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల మహిళలకు చదువు ఆవశ్యకతను గుర్తించిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. రానున్న ఎన్నికల్లో కులాలు, మతాలు, పార్టీలు, ప్రలోభాలను చూడకుండా యువత ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. డీఆర్వో జె.ఉదయ భాస్కరరావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి.గణపతిరావు, డీఎంహెచ్‌ఓ డి.మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఈవీఎంల ర్యాండమైజేషన్

భీమవరం (ప్రకాశంచౌక్): ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల సమక్షంలో శుక్రవారం నిర్వహించనున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రకటనలో తెలిపారు. నరసాపురం లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎం, వీవీపాట్స్ యంత్రాలను కేటాయిస్తామన్నారు. ఆన్‌లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఈ ప్రక్రియ నిర్వహిస్తామని, ప్రతి నియోజకవర్గానికీ 120 శాతం యంత్రాలు కేటాయిస్తామన్నారు. యంత్రాలు తరలించే వాహనాలకు జీపీఎస్ ట్రాంకింగ్, పటిష్ట బందోబస్తు ఉంటుందన్నారు. పోలింగ్ రోజు ఓటేసేందుకు ఎన్నికల సంఘం ధ్రువీకరించిన 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి తీసుకువచ్చి ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. ఈనెల 18 నుంచి 25 వరకు ఎన్నికల నామినేషన్ ప్రక్రియ జరుగుతుంది, అభ్యర్థులు కొత్త బ్యాంకు ఖాతా తెరిచి ఉంచాలని కలెక్టర్ సూచించారు.

ఆదర్శనీయులు పూలే

ఏలూరు (టూటౌన్): మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శనీయులని, ఆయన అడుగు జాడల్లో బీసీలంతా పయనించాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏలూరు అర్బన్ అధ్యక్షుడు లక్కోజు రాజగోపాలాచారి ఆధ్వర్యంలో స్థానిక జూట్ మిల్లు సెంటర్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పూలే జయంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ మాట్లాడారు.

ఉండి.. అసమ్మతి దండి

టీడీపీలో మూడు ముక్కలాట

- 'దేశం'లో కుమ్ములాటలు
- తిరుగుబాటు ధోరణిలో ఎమ్మెల్యే రామరాజు
- టికెట్ మార్పుపై సర్వత్రా నిరసనలు
- భీమవరంలో జిల్లా కార్యాలయం ముట్టడి, వంటావార్పు
- రెండో రోజుకు చేరిన ఆమరణ దీక్షలు
- ఇప్పటికే రెబల్‌గా శివరామరాజు ప్రచారం
- రఘురామకృష్ణరాజు అభ్యర్థిత్వంపై తీవ్ర మండిపాటు
- వందలాది మంది పార్టీ నేతలు రాజీనామా



సాక్షి ప్రతినిధి, ఏలూరు: మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు టికెట్ ఆశించి భంగపడి టీడీపీ రెబల్ అభ్యర్థిగా బరిలో నిలిచారు.. టికెట్ దక్కించుకున్న సిట్టింగ్ ఎమ్మెల్యే మంతెన రామరాజు ఆనందం పట్టుమని పది రోజులు కూడా లేకుండా పోయింది.. ఇప్పుడు రామరాజును మార్చి ఎంపీ రఘురామకృష్ణరాజుకు టికెట్ కేటాయించనున్నారన్న సమాచారంతో ఉండి నియోజకవర్గ టీడీపీలో రాజకీయ ప్రకంపనలతో పాటు మూడు ముక్కలాట తారాస్థాయికి చేరింది. ఒకరిపై ఒకరు పై ఎత్తు సాధించేలా తంటాలు పడుతూ గందరగోళం సృష్టిస్తుండటంతో పరిస్థితి జఠిలంగా మారింది. రఘురామకృష్ణరాజు అభ్యర్థిత్వం అధికారంగా ప్రకటించకపోయినా తీవ్రస్థాయిలో అసమ్మతి స్వరం వినిపిస్తున్నారు. ఇండిపెండెంట్‌గా తాను బరిలో ఉంటానని ఎమ్మెల్యే రామరాజు చెప్పటం హాట్ టాపిక్‌గా మారింది. మరోవైపు నిరసనల పర్వం కొనసాగుతూనే ఉంది.

తగ్గేదేలే అంటూ.. గురువును ముంచిన శిష్యులు ఒక్కరైతే.. శిష్యులను కూడా మింగేస్తున్న వారు మరొకరు.. ఇదంతా ఉండి టీడీపీ టికెట్ కోసం రాజుల్లో సాగుతున్న వార్. 2009–2019 వరకు ఎమ్మెల్యేగా వేటుకూరి శివరామరాజు పనిచేసి 2019లో నరసాపురం ఎంపీ స్థానం నుంచి పోటీ చేసి తన ముఖ్య అనుచరుడైన రామరాజును ఉండి అభ్యర్థిగా నిలిపారు. తీరా రామరాజు గెలిచాక గురువుకు హ్యాండ్ ఇచ్చి ఈ ఎన్నికల్లో విజయవంతంగా శివరామరాజును తప్పించి టికెట్ తొలి జాబితాలోనే దక్కించుకున్నారు. 15 రోజుల నుంచి రామరాజు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక టికెట్ కోసం చివరి వరకు ప్రయత్నించి భంగపడిన శివరామరాజు వెనక్కి తగ్గేదేలే అని రెబల్ అభ్యర్థిగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. టీడీపీ అభ్యర్థి, రెబల్ అభ్యర్థి మధ్య వివాదం సాగుతున్న సమయంలో నరసాపురం ఎంపీ టికెట్ ఆశించి కూటమి చేతిలో భంగపడ్డ ఎంపీ రఘురామకృష్ణరాజుకు ఉండి అసెంబ్లీ టికెట్ ఇస్తామని కూటమి ముఖ్యుల నుంచి హామీ రావడంతో రామరాజు వర్గం ఖంగుతింది. ఐదు రోజులుగా నిరసనలు వ్యక్తం చేసి తీవ్రస్థాయిలో పార్టీపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు సాగిస్తోంది.

జిల్లా కార్యాలయం ముట్టడి : భీమవరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఉండి నియోజకవర్గ నేతలు గురువారం ముట్టడించారు. దాదాపు వెయ్యి మందికిపైగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అక్కడే వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. మరోవైపు ఉండిలో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షలు రెండో రోజు కూడా కొనసాగాయి.

ఎమ్మెల్యే కంటతడి.. కేడర్ రాజీనామాలు

గత వారంలో చంద్రబాబు పాలకొల్లులో సమీక్షా సమావేశంలో రఘురామకృష్ణరాజు అభ్యర్థిత్వంపై పరోక్ష సంకేతాలు ఇవ్వడంతో ఎమ్మెల్యే రామరాజు వర్గం చంద్రబాబును ఘెరావ్ చేసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇక మంగళవారం నుంచి నిరసన పర్వాలు తీవ్రం చేశారు. ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు పరిశీలకులుగా మంగళవారం ఉండి నియోజకవర్గ టీడీపీ సమావేశం నిర్వహించగా కేడర్ మొత్తం రఘురామకృష్ణరాజు అభ్యర్థిత్వాన్ని బలంగా వ్యతిరేకించి ఎమ్మెల్యే రామరాజుకు టికెట్ కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే రామరాజు మాట్లాడుతూ పార్టీ చెప్పిన కార్యక్రమాలన్నీ విజయవంతంగా చేసిన తనను అకారణంగా మారిస్తే ఎలా అంటూ కంటతడి పెట్టారు. దీని కొనసాగింపుగా మంగళ, బుధవారాల్లో నియోజకవర్గంలోని ఉండి, పాలకోడేరు, కాళ్ల, ఆకివీడు మండల పార్టీ అధ్యక్షులు, వందల సంఖ్యలో పార్టీ కేడర్ రఘురామకృష్ణరాజుకు టికెట్ ఇవ్వవద్దని మంతెనను కొనసాగించాలని లేనిపక్షంలో అందరం రాజీనామాలు చేస్తున్నామని లేఖలు పార్టీకి పంపి చంద్రబాబు తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. మరోవైపు భీమవరంలో రఘురామకృష్ణరాజు ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించి హడావుడి చేస్తున్నారు.

15న భీమవరంలో సీఎం జగన్ పర్యటన

విప్ గ్రంధి శ్రీనివాస్



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్

భీమవరం: భీమవరం పట్టణంలో ఈనెల 15న నిర్వహించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్ర సోమవారం ఎస్‌ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర భీమవరంలో ప్రవేశిస్తుందన్నారు. అక్కడి నుంచి జువ్వలపాలెం రోడ్డు మీదుగా అంబేడ్కర్ సెంటర్‌కు చేరుకుని అక్కడి నుంచి బైపాస్ రోడ్డులో బహిరంగ సభ వేదికకు చేరుకుంటారన్నారు. ముఖ్యమంత్రి పర్యటన భీమవరంలో జయప్రదం చేయడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని శ్రీనివాస్ కోరారు. బహిరంగ సభకు భారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యే అవకాశముందని, ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు మోటుపల్లి గంగాధరరావు, నాయకులు గ్రంధి రవితేజ, గ్రంధి సునీల్, పేరిచర్ల విజయనర్సింహరాజు, కాండ్రేగుల నర్సింహరావు, ఏఎస్ రాజు, తోట భోగయ్య, నల్లం రాంబాబు, నాగరాజు శ్రీనివాసరాజు, కామన నాగేశ్వరరావు, కోడే యుగంధర్, చెల్లబోయిన సూర్యప్రకాష్, గూడూరి జగదీష్, పాలవెల్లి మంగ, కానుబోయిన వెంకటరమణ, వేంద్ర విజయదుర్గ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి : ముదునూరి



ఓట్లు అభ్యర్థిస్తున్న చీఫ్ విప్ ముదునూరి

నరసాపురం రూరల్: ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలంలోని చామకూరిపాలెం, మల్లవరంలంక గ్రామాల్లో గురువారం చీఫ్ విప్ ముదునూరి, ఆయన తనయుడు శ్రీకృష్ణంరాజు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. చీఫ్ విప్ ప్రసాదరాజు మాట్లాడుతూ మరోసారి జగన్ ముఖ్యమంత్రి కావాలని, జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. విద్య, వైద్యరంగాల్లో సీఎం జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని, ప్రతి ఓటరు ఫ్యాన్ గుర్తుపై ఎంపీ, ఎమ్మెల్యేలకు రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గంలో తాను చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఐదేళ్ల కాలంలో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతోపాటు ప్రతి గ్రామంలో సంక్షేమంతోపాటు అభివృద్ధిని అందించామన్నారు.

పవన్ కాపు జాతిని తాకట్టు పెట్టారు

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం: చంద్రబాబుతో చేతులు కలిపి పవన్ కల్యాణ్ కాపు జాతిని తాకట్టు పెట్టారని డిప్యూటీ సీఎం, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ధ్వజమెత్తారు. గురువారం పట్టణంలోని మాగంటి ఫంక్షన్ హాలులో నియోజకవర్గ కాపు సంఘీయుల ఆత్మీయ సమావేశానికి మంత్రి కొట్టు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు మాట్లాడుతూ వంగవీటి రంగాను హత్య చేయించడంతో పాటు వేలాది మంది కాపులపై చంద్రబాబు కేసులు పెట్టారని ఆరోపించారు. తునిలో రైలు దుర్ఘటనకు సంబంధించి వేలాది మందిపై కేసులు పెట్టించిన చరిత్ర చంద్రబాబుదే అన్నారు. రిజర్వేషన్ల అమలు విషయంలో కాపులను మోసం చేసిన చంద్రబాబు పవన్‌కల్యాణ్‌ను మచ్చిక చేసుకొని కాపు జాతిని అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబుకు తొత్తుగా ఊడిగం చేయడానికి పవన్ 21 సీట్లు మాత్రమే తీసుకున్నారని, అందులోనూ పది సీట్లు టీడీపీకి చెందిన వారికి ఇచ్చారని ఆయన విమర్శించారు.

జనసేనవి ప్యాకేజీ సిద్ధాంతాలు

జనసేన ప్యాకేజీ సిద్ధాంతాలతో కాపులకు చెడు జరుగుతోందని మంత్రి కొట్టు అన్నారు. రౌడీయిజం, సెటిల్‌మెంట్లు, దౌర్జన్యం ఇక్కడి జనసేన అభ్యర్థి నైజమని విమర్శించారు. మహిళలు భయపడుతున్నారని, వైఎస్సార్‌సీపీ నూతన సంవత్సర బ్యానర్లను బ్లేడ్లతో చింపేసిన వారెవ్వరని, ఇలాంటి నాయకులను ఆదరిస్తే నియోజకవర్గంలో ఎలాంటి పరిస్థితి వస్తుందన్నారు. కాపులను సీఎం జగన్ గౌరవిస్తున్నారన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేస్తే కాపు జాతి నష్టపోతుందన్నారు. జనసేన అభ్యర్థి మున్సిపల్ చైర్మన్‌గా ఉండగా అప్పటి మంత్రి మాణిక్యాలరావును ఎలా ఇబ్బంది పెట్టారో అందరికీ తెలుసన్నారు. భవిష్యత్‌లో ప్రజావసరాలకు అనుగుణంగా పిల్లల ఆస్పత్రి, స్టేడియం, కాపు భవన్ వంటి ప్రతిపాదనలు చేశామని కోడ్ కారణంగా వాటికి శంకుస్థాపనలు చేయలేకపోయామన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా ఉమాబాలను గెలిపించాలని మంత్రి కొట్టు అభ్యర్థించారు. నీతి, నిజాయితీకి నిలువుటద్దం, విలువలున్న రాజకీయ నేత ముద్రగడ పద్మనాభం అన్నారు.

పవన్‌కు ఎందుకు సపోర్ట్ చేయాలి

పవన్‌కల్యాణ్‌కు సపోర్టు చేయమని చాలా మంది అడుగుతున్నారని, తానెందుకు సపోర్టు చేయాలని కాపు ఉద్యమ నేత, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు ముద్రగడ పద్మనాభం ప్రశ్నించారు. తెరచాటు రాజకీయాలు తనకు చేతకాదన్నారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపర్చాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అప్పడా వైస్‌చైర్మన్ వడ్డి రఘురాం మాట్లాడుతూ ముద్రగడ ఓ బ్రాండ్ అని, ఆయన వల్లే కాపులకు న్యాయం జరిగిందన్నారు. కార్యకర్తలే వైఎస్సార్‌సీపీకి స్టార్ క్యాంపెయినర్లు అన్నారు. మాజీ ఎమ్మెల్యే పసల కనకసుందరరావు, జిల్లా కాపునాడు అధ్యక్షుడు చినిమిల్లి వెంకట్రాయుడు మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గుండుబోగుల నాగు, కర్రి భాస్కరరావు, ముత్యాల ఆంజనేయులు, ఉప్పలూరి వరలక్ష్మి, గుండుమోగుల బలుసులరావు, వీర్ల గోవింద్, మైలవరపు పెదబాబు, కైగాల శ్రీనివాసరావు, జడ్డు హరిబాబు, ముప్పిడి సంపత్‌కుమార్, చోడగిరి చినబాబు, చెన్న జనార్దన్, కొలుకులూరి ధర్మరాజు, కొట్టు నాగేంద్ర పాల్గొన్నారు.






ఆత్మీయ సమావేశానికి హాజరైన కాపు సంఘీయులు, మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ. చిత్రంలో కాపు ఉద్యమ నేత ముద్రగడ

నరసాపురం నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల



భీమవరం: నరసాపురం లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వైఎస్సార్‌సీపీ నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల అన్నారు. భీమవరంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గతంలో నరసాపురం ఎంపీ టికెట్‌ను రాజకీయ పార్టీలు ఆర్థికంగా, సామాజికంగా బలమైన అభ్యర్థులకు కేటాయించగా ఎన్నడూ లేనివిధంగా సీఎం జగన్ బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించాలనే లక్ష్యంతో వెనుకబడిన తరగతులకు చెందిన తనకు అవకాశం కల్పించారన్నారు. గతంలో ఎంపీగా గెలిచిన అభ్యర్థులు హైదరాబాద్, ఢిల్లీలో ఉంటూ స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండేవారు కాదన్నారు. గత ఎన్నికల్లో గెలిచిన కనుమూరు రఘురామకృష్ణరాజు రెబల్‌గా మారి నియోజకవర్గానికి దూరంగా ఉండటంతో ఈ ప్రాంతం అభివృద్ధి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను భీమవరం కేంద్రంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సీఎం జగన్ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు తనకు పూర్తి మద్దతు ప్రకటించారన్నారు. ఇప్పటికే పార్లమెంట్ పరిధిలో దాదాపు 80 శాతానికి పైగా ఎన్నికల ప్రచారం చేయగా ప్రజలు వైఎస్సార్‌సీపీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. నామినేషన్ ప్రక్రియ పూర్తి కాగానే ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులతో కలిసి ముమ్మరంగా ప్రచారం చేస్తామని ఉమాబాల చెప్పారు.

చిరు వ్యాపారులకు జగన్ అండ

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

తణుకు అర్బన్: కోవిడ్ తర్వాత రాష్ట్రంలో చిరు వ్యాపారాలు సాగుతున్నాయంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమమే కారణమని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. గురువారం తణుకులో కిళ్లీ, బీడీ, సిగరెట్, సోడా, కూల్‌డ్రింక్స్ వర్తక సంక్షేమ సంఘ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కోవిడ్ సమయంలో కిళ్లీ షాపులతోపాటు చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆ సమయంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందులు ఉన్నా సీఎం జగన్ రూ.67 వేల కోట్లు ఖర్చుచేసి వైద్యం అందించారని, వేలాది కోట్లతో సంక్షేమాన్ని అందించారని గుర్తుచేశారు. అలా సంక్షేమ పథకాల ద్వారా అందిన డబ్బు మారకంతో ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగిందని, దీంతో వ్యాపారాలు సాగాయని స్పష్టం చేశారు. పది మందికి సేవ చేయాలనే తపనతో ముందుకు సాగుతున్నానన్నారు. పేదలకు మంచి చేయాలని సీఎం జగన్ ప్రోత్సహిస్తుంటే చంద్రబాబు మాత్రం డబ్బు మదంతో కిరాణా, కిళ్లీ కొట్లలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయంటూ చిరు వ్యాపారులపై పగ పట్టినట్లుగా మాట్లాడటం దారుణమన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తన తలుపు తట్టవచ్చన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా విద్యావేత్త, న్యాయవాది గూడూరి ఉమాబాలను ఆశీర్వదించి రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. అనంతరం మంత్రి కారుమూరితోపాటు ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, కాపు సంఘ అధ్యక్షుడు వంటిద్దు ఈశ్వరప్రసాద్, పట్టణ మహిళా ధ్యక్షురాలు నూకల కనకదుర్గను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సంఘం అధ్యక్షుడు పైబోయిన ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.



తణుకులో మంత్రి కారుమూరిని సత్కరిస్తున్న కిళ్లీ, బీడీ వర్తక సంఘ నాయకులు



● ఈద్ ముబారక్

క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక రంజాన్ అని ముస్లిం పెద్దలు అన్నారు. జిల్లావ్యాప్తంగా ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుని మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తాడేపల్లిగూడెంలోని పెద్ద మసీదులో ప్రార్థనలకు హాజరైన ముస్లింల దృశ్యమిది.

– తాడేపల్లిగూడెం (టీఓసీ)

భవిష్యత్‌లో మరింత సంక్షేమం

వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: పేద, మధ్యతరగతి వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించిన సీఎం జగన్‌ను రానున్న ఎన్నికల్లో ప్రజలంతా ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. పాలకొల్లులోని 30 వార్డులో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో మరింత సంక్షేమ ఫలాలు అందించడానికి సీఎం జగన్ మేనిఫెస్టో సిద్ధం చేస్తున్నారన్నారు. నిత్యం అబద్దాలు చెప్పే ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాటలు నమ్మవద్దన్నారు. పాలకొల్లులో ఐదేళ్లుగా అభివృద్ధికి అడుగడుగునా అడ్డుతగిలారని దుయ్యబట్టారు. పాలకొల్లు ప్రభుత్వాసుపత్రి ప్రారంభోత్సవాన్ని సైతం అడ్డుకున్నారని మండిపడ్డారు. ఇలాంటి ఎమ్మెల్యేని ఇంటికి సాగనంపాలని, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



పాలకొల్లులో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి

క్లుప్తంగా

14న బాస్కెట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

ఏలూరు రూరల్: ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ బాలబాలికల జట్ల ఎంపిక పోటీలు ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్నట్లు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.కృష్ణారెడ్డి, గవ్వ శ్రీనివాస్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19 నుంచి 22 వరకు నూజివీడులో 9వ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు జరగనున్నాయని వెల్లడించారు. ఈ పోటీల్లో పాల్గొనే బాలికల జట్టును ఏలూరు కస్తూరిబా బాలికల పాఠశాలలో ఉదయం 9 గంటలకు, బాలుర జట్టును తాడేపల్లిగూడెం కడకట్ల మునిసిపల్ హైస్కూల్ ఆవరణలో సాయంత్రం 4 గంటలకు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. 2006 జనవరి ఒకటో తేదీ తర్వాత పుట్టిన వారు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని వివరించారు. ఆసక్తి గలవారు ఒరిజినల్ ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణపత్రంతో హాజరుకావాలని సూచించారు. మరింత సమాచారం కోసం 77804 84313, 94403 49534 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

టీడీపీ నేతల దుర్భాషలు సహించబోం

హెచ్చరించిన వలంటీర్లు..
వలు గ్రామాల్లో ఉద్యోగాలకు రాజీనామాలు


ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి రాజీనామా పత్రాలు చూపుతున్న వలంటీర్లు


ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావును కలిసిన తూర్పు దిగవల్లి వలంటీర్లు


చాట్రాయిలో ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు సమర్పిస్తున్న వలంటీర్లు


పాలకోడేరులో రాజీనామా చేసిన వలంటీర్లు

పెదవేగి: టీడీపీ నేతలు ఇష్టానుసారంగా తమను దూషిస్తే ఇకపై సహించేది లేదని వలంటీర్లు హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక తమను వేధింపులకు గురిచేస్తుండటంతో నిరసనగా తమ ఉద్యోగాలకు రాజీనామా చేస్తున్నట్లు స్పష్టం చేస్తున్నారు. గురువారం ఉమ్మడి జిల్లాలో పలు గ్రామాల్లో వలంటీర్లు రాజీనామాలు చేశారు. దెందులూరు మండలం సోమవరప్పాడు గ్రామానికి చెందిన 18 మంది వలంటీర్లు బుధవారం రాత్రి రాజీనామాలు చేశారు. పంచాయతీ కార్యదర్శిని కలిసి తమ రాజీనామా పత్రాలను అందజేశారు. అనంతరం పెదవేగి మండలం కొండలరావుపాలెంలోని కార్యాలయంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరిని కలిసి తమ గోడును వినిపించారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి తాము పనిచేశామన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా ఎంతో మందికి సేవలు అందించామన్నారు. అయితే టీడీపీ నేతలు తమపై లేనిపోని ఆరోపణలు చేసి నిందితులుగా చిత్రీకరిస్తున్నారని, తమను అనుక్షణం ఫొటోలు తీసి ఇబ్బందులకు గురిచేస్తూ మనశ్శాంతి లేకుండా చేస్తున్నారని వాపోయారు. అయితే రాజీనామా తరువాత తాము కూడా గ్రామాల్లోకి వెళ్లి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన నవరత్నాలు పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరిని భారీ మెజారిటీతో గెలిపించడానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ రాజీనామా చేసిన వలంటీర్లందరికీ తాము అండగా ఉంటామని, జూన్ 4న మళ్లీ జగనన్న ప్రభుత్వం రాగానే రాజీనామా చేసిన వలంటీర్లు అందరినీ విధుల్లోకి తీసుకుంటామని, ఎవరూ అధైర్యపడవద్దని భరోసానిచ్చారు.

తూర్పుదిగవల్లిలో..

నూజివీడు: టీడీపీ, జనసేన కార్యకర్తలు, నాయకుల తీరుకు నిరసనగా నూజివీడు మండలంలో వలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. మండలంలోని తూర్పుదిగవల్లికి చెందిన 9 మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖలను ఎంపీడీవో కే కిరణ్ కుమార్‌కు అందజేశారు. ప్రతిపక్షాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తాము ఇంటి నుంచి బయటకు వస్తే ఎన్నికల ప్రచారం చేస్తున్నామంటూ తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని వాపోయారు. అంతేగాకుండా తెలిసిన వారితో మాట్లాడుతుండగా ఫొటోలు తీసి ఎన్నికల ప్రచారం చేస్తున్నామని తప్పుడు ఆరోపణలు చేయడంతో విసిగిపోయామని, అందుకే వలంటీర్ల బాధ్యతలకు రాజీనామా చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం వారు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావును మర్యాదపూర్వకంగా కలిశారు.

చాట్రాయిలో..

చాట్రాయి: మండలంలోని ఆరుగొలనుపేట, జనార్దనవరం గ్రామాల్లోని 20 మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. ఎంపీడీవో మంగాకుమారికి తమ రాజీనామా పత్రాలను అందజేశారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు వ్యవహరిస్తున్న తీరుకు మనస్తాపానికి గురై రాజీనామాలు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

పాలకోడేరులో..

పాలకోడేరు: పాలకోడేరులో 20 మంది వలంటీర్లు గురువారం మూకుమ్మడి రాజీనామాలు చేశారు. పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి బొక్కా జార్జిప్రసాద్‌కు రాజీనామా లేఖలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న పాలనలో ప్రజలకు స్వచ్ఛందంగా సేవలు అందించామని, అయితే ఎన్నికల నిబంధనల వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామన్నారు. తాము ఏదైనా పనిమీద బయటకు వస్తుంటే ప్రతిపక్ష పార్టీలు తమపై ప్రచారం చేస్తున్నామనే ఆరోపణలు చేయడం తగదన్నారు. టీడీపీ నేతల తీరుకు నిరసనగా తమ ఉద్యోగాలకు రాజీనామాలు చేశామన్నారు. ప్రజలకు సేవలు చేయడానికి తామెప్పుడూ ముందుంటామన్నారు.

చంద్రబాబును మాలలు ఓడించడం ఖాయం


చీకటిమిల్లి మంగరాజు

పాలకొల్లు అర్బన్: అవ్వా తాతల పింఛన్లను వలంటీర్ల ద్వారా ఇవ్వకుండా అడ్డుకున్న చంద్రబాబు వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు చీకటిమిల్లి మంగరాజు మండిపడ్డారు. పాలకొల్లులో మాల మహానాడు కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వలంటీర్ల వ్యవస్థను అడ్డుకోవడం ద్వారా రాష్ట్రంలో 300 మంది పింఛన్‌దారులు చనిపోవడానికి చంద్రబాబు కారణమని దుయ్యబట్టారు. అన్నదమ్ములుగా జీవిస్తున్న మాల, మాదిగలను వర్గీకరణ పేరుతో చిచ్చుపెట్టి విడదీసిన ద్రోహి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు కూటమిని ఓడించడానికి మాలలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో మాలమహానాడు నాయకులు బి మోహనరావు, ఎం శ్రీనుబాబు, కోట రత్నరాజు, బి రాజశేఖర్, బి సునీల్ బాబు, కిరణ్, రోహిత్ పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ జిల్లా కార్యవర్గం ఎన్నిక


బాస్కెట్ బాల్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం

పాలకొల్లు అర్బన్: బాస్కెట్‌బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జి.చక్రవర్తి అధ్యక్షతన ఉల్లంపర్రు మాంటిస్సోరీ స్కూల్‌లో జరిగిన సమావేశంలో అధ్యక్షుడుగా మద్దాల శ్రీనివాసు (వాసు), కార్యదర్శి కర్రి కృష్ణారెడ్డి, కోశాధికారి వి.సత్తిరెడ్డి, ఉపాధ్యక్షుడు కేవీఎస్ఎన్ ప్రసాద్ (కన్నబాబు), జాయింట్ సెక్రటరీలు రేలంగి రామకృష్ణ, బి.ఉమామహేశ్వరి, కార్యవర్గ సభ్యులు పి.రమేష్, పి.అంజలిదేవి ఎన్నికయ్యారు. జిల్లా నలుమూలల నుంచి బాస్కెట్‌బాల్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆక్వా సాగు పద్ధతులు భేష్

- జపాన్ శాస్త్రవేత్తల బృందం కితాబు
- కైకలూరులో ఆక్వా చెరువులు, కలిదిండి ఆక్వాహబ్ పరిశీలన


ఆటపాకలో ఓ చెరువు వద్ద చేపను పరిశీలిస్తున్న జపాన్ బృందం

కైకలూరు: కొల్లేరు ప్రాంతాల్లో రైతులు సాగు చేస్తున్న చేపల, రొయ్యల సాగు ఆదర్శంగా ఉందని జపాన్ ఇంటర్నేషనల్ కో–ఆప్షన్ ఏజెన్సీ (జికా) సభ్యులు కితాబిచ్చారు. అసోం ఫిషరీష్ డిపార్టుమెంట్ డీడీఎఫ్ డాక్టర్ సిద్ధార్థ పుర్కాయాస్థా ఆధ్వర్యంలో అసోంలో మత్స్య ఉత్పత్తులకు పెట్టుబడి అందించే నిమిత్తం సర్వే చేయడానికి జపాన్‌కు చెందిన శాస్త్రవేత్తలు మసాషి సాటో, ముసైకీ ససాటి, డాక్టర్ మసానోరి డోయ్ నియోజకవర్గంలో గురువారం పర్యటించారు. ఆటపాకలో సురేష్‌రాజు చెరువు, గోనెపాడులో కంతేటి సాయి నర్సరీ, పిల్లల ట్యాంక్, కలిదిండి ప్రభుత్వ ఆక్వా హబ్, కైకలూరు మత్స్యశాఖ లాబోరేటరీని సందర్శించారు. రైతులతో కొల్లేరు ప్రాంతంలో సాగు పద్ధతులను అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. పెట్టుబడులు, లాభాలు, రవాణా వివరాలపై ఆరా తీశారు. అదే విధంగా కైకలూరు ల్యాబొరేటరీలో చేపల, రొయ్యలలో వచ్చే వ్యాధులు, వాటి నివారణపై స్థానిక ఎఫ్‌డీవో భవిత వివరించారు. అనంతరం కలిదిండి ఆక్వా హబ్‌ను సందర్శించారు. హబ్ నుంచి సరుకు రవాణా పద్ధతులు తెలుసుకున్నారు. తర్వాత పశ్చిమగోదావరి జిల్లాలో మనో మేతల కర్మాగారం, జగదీష్ రొయ్యల విదేశీ రవాణా కేంద్రాలను జపాన్ బృందం సందర్శించింది. కో–ఆర్డినేటర్ నిడమర్రు ఎఫ్‌డీవో ఈశ్వరచంద్ర విద్యాసాగర్ మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 12 వరకు జపాన్ బృందం పర్యటిస్తోందన్నారు. శుక్రవారం మచిలీపట్నం, గుడివాడ, మానికొండలలో చేపల మార్కెట్, ఆక్వాల్యాబ్‌లు, మానికొండ రాజీవ్‌గాంధీ సెంటర్ ఫర్ ఆక్వాకల్చర్ కేంద్రాన్ని సందర్శిస్తారని చెప్పారు. కార్యక్రమంలో కలిదిండి ఎఫ్‌డీవో శ్రీనివాసరావు, మత్స్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గోదావరిలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

తల్లి, కుమార్తె జాడ కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు

యలమంచిలి: ఆర్థిక ఇబ్బందులు తాళలేక గోదావరిలో దూకిన బొంతు కిషోర్‌కుమార్ (32) మృతదేహం గురువారం బాడవ వద్ద గోదావరిలో లభ్యమైందని ఎస్సై కాకి శివ నారాయణ చెప్పారు. భీమవరానికి చెందిన కిషోర్‌కుమార్ అమలాపురంలో ఒక ప్రైవేట్ సంస్థలో పనిచేస్తూ అక్కడే నివాసం ఉంటున్నాడు. అప్పులు ఎక్కువ కావడంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక బుధవారం చించినాడ వద్ద వశిష్ఠ గోదావరి నదిలో భార్య యోచన (24) కుమార్తె నిధిశ్రీ (2)తో కలిసి దూకాడు. వంతెనపై భార్య, భర్తల చెప్పులు, బట్టల బ్యాగు బుధవారం కనిపించడంతో వారు అదృశ్యమైనట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. వారి కోసం గోదావరిలో గాలించగా కిషోర్‌కుమార్ మృతదేహం లభ్యమైంది. మిగిలిన తల్లీ, కుమార్తె జాడ కోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ మేరకు మృతుని సోదరుడు బొంతు ఉదయ్‌కిరణ్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అక్రమ రవాణాకు చెక్ పెట్టాలి


సమావేశంలో ఎస్ఈబీ జేసీ టీ నాగలక్ష్మి, చిత్రంలో ఎస్ఈబీ ఏఎస్పీ సూర్యచంద్రరావు

ఏలూరు టౌన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏలూరు జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద తనిఖీలను మరింత ముమ్మరం చేయాలని, అక్రమ రవాణాకు చెక్ పెట్టాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జాయింట్ కమిషనర్ టీ.నాగలక్ష్మి ఆదేశించారు. ఏలూరు పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లాలోని పరిస్థితులపై ఎస్ఈబీ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ప్రత్యేక చర్యలపై ఆరా తీశారు. ఎస్ఈబీ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు రాజకీయ నాయకులు బహుమతులు, నగదు, మద్యం, నాటు సారా వంటివి రవాణా చేస్తుంటారని, వాటిని అడ్డుకోవాలని చెప్పారు. ఏలూరు జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ఎస్.సూర్యచంద్రరావు, ఎస్ఈబీ డీఎస్పీ కే.జనార్దన్‌నాయుడు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ గణపతి రావు, ఎస్ఈబీ సీఐ సునీల్ కుమార్, ఏలూరు, జంగారెడ్డిగూడెం, చింతలపూడి, నూజివీడు, పోలవరం, కైకలూరు ఎస్ఈబీ సీఐలు, ఎస్ఈబీ జిల్లా టాస్క్‌ఫోర్స్, ఇంటిలిజెన్స్ అధికారులు పాల్గొన్నారు.

జగన్ పాలన మెచ్చే పార్టీలో చేరికలు


వెలమ సంఘ భవనం వద్ద పార్టీలో చేరిన వారితో మంత్రి కారుమూరి


కొండాలమ్మ తల్లి గుడి వద్ద పార్టీలో చేరిన వారితో మంత్రి కారుమూరి

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుభిక్ష పాలన నచ్చి టీడీపీ, జనసేన పార్టీల నుంచి భారీగా పార్టీలో చేరుతున్నారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు 8వ వార్డులో గురువారం నిర్వహించిన పార్టీ శ్రేణుల సమావేశంలో భాగంగా స్థానికులు మంత్రి కారుమూరి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ ఫలాలతోనే పార్టీ పట్ల ప్రజలు ప్రభావితులవుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ అండగా నిలబడతానని చెప్పారు. పార్టీలో చేరిన వారంతా రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం సృష్టించే విధంగా కష్టపడాలని కోరారు. జగన్ అందిస్తున్న సంక్షేమాన్ని ప్రతి గడపకూ వెళ్లి ఒక్కసారి గుర్తుచేయడమే పనిగా పెట్టుకోవాలని అన్నారు. 8వ వార్డులోని వెలమ సంఘ భవనం ప్రాంతంలో టీడీపీ, జనసేన నుంచి 60 కుటుంబాలు, కొండాలమ్మ తల్లి ఆలయం వద్ద 70 కుటుంబాలు పార్టీలో చేరగా వారందరికీ మంత్రి కారుమూరి కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, కాపు సంఘ నాయకుడు వంటెద్దు ఈశ్వరప్రసాద్, వార్డు నాయకులు చింతాడ సంజీవరావు, పూడి శంకరం, కుడుపూడి చంద్రరావు, సప్పా శ్రీనివాస్, తోకల చంద్రకళ పాల్గొన్నారు.

లవ్ మౌళి చిత్రంలో మంచి మెసేజ్

ఏలూరులో విలేకరులతో హీరో నవదీప్


ఏలూరులో మాట్లాడుతున్న హీరో నవదీప్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): తాను హీరోగా నటించిన లవ్ మౌళి చిత్రంలో ప్రేమ గురించి మంచి మెసేజ్ ఇచ్చామని హీరో నవదీప్ చెప్పారు. లవ్ మౌళి చిత్రం ప్రచార యాత్రలో భాగంగా గురువారం నగరానికి విచ్చేసిన చిత్ర బృందం స్థానిక ఎస్‌వీసీ సినిమాస్ మల్టీప్లెక్స్‌లో సందడి చేశారు. తొలుత మల్టీప్లెక్స్‌లో చిత్రం ట్రైలర్ ప్రదర్శించి ప్రేక్షకులతో ముచ్చటించారు. అనంతరం విలేకరులతో హీరో నవదీప్ మాట్లాడుతూ ఏలూరు అంటే సినిమాలను ఏలే ఊరు అని పరిశ్రమలో పేరుందని, ఏలూరు ప్రేక్షకులు సినిమాను అంతగా ప్రేమిస్తారన్నారు. తమ చిత్రంలో పాటలు, సంగీతం బాగా వచ్చాయని, సినిమా చూసిన ప్రతి ఒక్కరూ దీనికి కనెక్ట్ అవుతారన్నారు. కమర్షియల్ ఎలిమెంట్స్‌తో చిత్రాన్ని నిర్మించామన్నారు. ఈ చిత్రాన్ని ఈ నెల 19న విడుదల చేయాలనుకుంటున్నామని, కాని పక్షంలో 26న విడుదల అవుతుందని స్పష్టం చేశారు. పాటల రచయిత అనంత శ్రీరామ్ మాట్లాడుతూ ఈ ఏడాది రెండు హోలీలు వస్తాయని వాటిలో లవ్ మౌళి ఒకటన్నారు. ఇంద్రధనస్సు లాంటి దృశ్యకావ్యంగా చిత్రాన్ని మలిచారన్నారు. చిత్ర హీరోయిన్ ఫంకురి గిద్వానీ మాట్లాడుతూ ఈ చిత్రం షూటింగ్‌లో ఎంతో నేర్చుకున్నానన్నారు. ఈ చిత్రంలో నటించడం గొప్ప అనుభూతినిచ్చిందని, ప్రేక్షకులు సైతం మంచి అనుభూతికిలోనవుతారన్నారు. మరో హీరోయిన్ భావన సాంగి మాట్లాడుతూ ఈ చిత్రంలో కొత్త ఫీల్ ఉంటుందని, యువతను ఆకట్టుకుంటుందన్నారు.

దళిత మహిళా సంఘాల జేఏసీ ఎన్నిక

ఏలూరు (టూటౌన్): ఎస్సీ, ఎస్టీ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని జాతీయ దళిత సంఘం సీనియర్ నేత పొలిమేర హరికృష్ణ అన్నారు. స్థానిక గన్‌బజారులోని సంఘ కార్యాలయంలో గురువారం ఏలూరు జిల్లా స్థాయిలో ఎస్సీ, ఎస్టీ మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ మహిళా సంఘాల జేఏసీని ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పాటైన కమిటీని పొలిమేర హరికృష్ణ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. దళిత, గిరిజన మహిళలను మరింత చైతన్యం పరిచే దిశగా రాజకీయ అవకాశాలు కల్పించే దిశగా ఎన్నికల సమయంలో ఎస్సీ, ఎస్టీ మహిళా సంఘాలతో జేఏసీని ఏర్పాటు చేశామన్నారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ మహిళా సంఘాల జేఏసీ అధ్యక్షురాలుగా తాళ్లూరి రాణి (ఏలూరు అసెంబ్లీ), జిల్లా ప్రధాన కార్యదర్శిగా లాగు మేరీ (నూజివీడు అసెంబ్లీ), ప్రచార కార్యదర్శిగా ఎంద్రపాటి కుమారి (చింతలపూడి), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఉండ్రాజవరపు పద్మ, జిల్లా ఉపాధ్యక్షురాలిగా నెమకూరి రాణి, గంధం రమ్య, తోమ్ముండ్రు తులసి, కార్యదర్శిగా నడ్డి అనిత, లాగు మేరీ మాత, గుంట కుమారి, యు.ఎస్తేరు నియమితులయ్యారు. త్వరలో జరిగే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక ప్రచార బృందంగా పనిచేస్తుందని హరికృష్ణ తెలియజేశారు.

వాహనాల తనిఖీల్లో రూ.2.72 లక్షల నగదు సీజ్


తనిఖీల్లో నగదు స్వాధీనం చేసుకున్న ఎన్నికల సిబ్బంది


లింగగూడెం చెక్‌పోస్ట్ వద్ద పట్టుబడిన నగదు చూపుతున్న అధికారులు

కామవరపుకోట: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు కొనసాగుతున్నాయి. అధికారులు గురువారం నిర్వహించిన తనిఖీల్లో రూ.2.72 లక్షల నగదు పట్టుబడింది. వివరాలిలా ఉన్నాయి. కామవరపుకోట మండలం కొత్తూరులోని ఆర్అండ్‌బీ బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహించగా ఇద్దరు వేర్వేరు వ్యక్తుల నుంచి రూ.1.72 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెక్‌పోస్ట్ ఎన్నికల అధికారి కే శేషగిరిరావు చెప్పారు. బయ్యనగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నుంచి రూ.85 వేలు, ఏలూరుకు చెందిన ఓ వ్యక్తి నుంచి రూ.87 వేలు వాహనాల తనిఖీల్లో దొరికినట్లు తెలిపారు. నగదును ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఏఎస్ఐ పీవీ స్వామి ద్వారా ఏలూరు ట్రెజరీకి అందజేయనున్నట్లు శేషగిరిరావు తెలిపారు.

లింగగూడెంలో..

చింతలపూడి: లింగగూడెం చెక్‌పోస్ట్ వద్ద గురువారం అధికారుల తనిఖీల్లో రూ.1 లక్ష నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ సొమ్ముకు సరైన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో నగదు సీజ్ చేసి జిల్లా ట్రెజరీలో డిపాజిట్ చేసినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పీవీవీ గోపాలకష్ణ చెప్పారు.

పురుగుమందు తాగి యువకుడి ఆత్మహత్య

కైకలూరు: ఎంబీఏ చదివి ఉద్యోగం రాకపోవడంతో ఓ యువకుడు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలిలా ఉన్నాయి. పెంచికలమర్రు చెందిన ఘంటసాల మారుతీరావు (24) ఎంబీఏ చదివి ఉద్యోగం ప్రయత్నించగా సఫలం కాలేదు. దీంతో మనస్తాపంతో బుధవారం రాత్రి ఇంట్లో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గురువారం ఉదయం అతని గదిలోకి వెళ్లి కుటుంబ సభ్యులు చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. తండ్రి ఫిర్యాదు మేరకు రూరల్ ఏఎస్సై డి.వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్లుప్తంగా

ఉగాది కవి సమ్మేళనంలో కవి ప్రసాద్ ప్రతిభ



కవి ప్రసాద్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

తణుకు: ఉగాది పురస్కరించుకుని తెనాలికి చెందిన గుర్రం జాషువా స్మారక కళాపరిషత్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన కవి సమ్మేళనంలో తణుకు పట్టణానికి చెందిన ప్రముఖ కవి వీఎస్‌వీ ప్రసాద్ పురస్కారం అందుకున్నారు. ఆయన రచించి, చదివి వినిపించిన కవితా రూపవినతి అనే కవితకు విశేష ప్రసంశలు లభించాయి. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పెద్దిటి యోహాన్, అధ్యక్షుడు రంగిశెట్టి రమేష్ చేతుల మీదుగా కవి ప్రసాద్ పురస్కారం అందుకున్నారు.

మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



తణుకులో ఉచితంగా పరీక్షలు చేస్తున్న వైద్యులు

తణుకు: పట్టణంలోని ఉజ్వల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సజ్జాపురం శివాలయం వద్ద గురువారం మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్లకు సంబంధించి ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. సుమారు 110 మంది మహిళలకు మోమోగ్రఫీ, పాప్‌స్మియర్ పరీక్షలు చేశారు. విజయవాడ మణిపాల్ ఆస్పత్రికి చెందిన వాహనం ద్వారా ఈ పరీక్షలు నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు మారేడి శ్రీనివాస్, మాదిరెడ్డి కృష్ణకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గట్టి మాణిక్యాలరావు, లయన్స్ జోన్ చైర్‌పర్సన్ యాతం రాంబాబు, పేరిచర్ల మురళీకృష్ణంరాజు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో 'కొట్టు'ను గెలిపించాలి



పెదతాడేపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గౌడ సంఘ సభ్యులు

తాడేపల్లిగూడెం రూరల్: రానున్న ఎన్నికల్లో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణను గెలిపించాలని గౌడ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కారింకి వీర్రాజు కోరారు. గురువారం రాత్రి మండలంలోని పెదతాడేపల్లి గ్రామంలో గౌడ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మంత్రి కొట్టు సత్యనారాయణ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారింకి వీర్రాజు మాట్లాడుతూ గూడెం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే «కొట్టు» గెలుపొందాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అభివృద్ధిని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరమళ్ళ సుబ్రహ్మణ్యం, కొనకళ్ళ వెంకటేశ్వరరావు, వీరమళ్ల శ్రీనివాసరావు, రేలంగి సత్యనారాయణ, రేలంగి శ్రీనివాస్, బుడిగిన పెద్దిరాజు, కట్టా విష్ణు, గౌడ సంఘీయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని కుంచనపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వార్షిక మరమ్మతుల్లో భాగంగా శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కుంచనపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని కుంచనపల్లి, మెట్ట ఉప్పరగూడెం, ఇటుకుల గుంట, అమృతపురం, మోదుగ గుంట సబ్ స్టేషన్ పరిధిలో మోదుగ గుంట, గొల్లగూడెం, అప్పారావుపేట, వెంకట్రావుపాలెం, టిడ్కో సబ్ స్టేషన్‌కు సంబంధించి ఎల్.అగ్రహారం, టిడ్కో గృహ సముదాయం, కొండ్రుప్రోలు, కేఎస్ఎన్ కాలనీకి విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా కనకదుర్గమ్మ రథోత్సవం

పెంటపాడు: మండలంలోని బి. కొండేపాడు గ్రామంలో కనకదుర్గమ్మ అమ్మవారి కల్యాణ, తీర్థ, రథోత్సవాలు గురువారం ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త తల్లాప్రగడ శ్రీనివాస్, ఈవో శోభనాద్రి ఆధ్వర్యంలో అమ్మవారి వార్షిక మహోత్సవాల్లో భాగంగా అమ్మవారి కల్యాణం బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. అధిక సంఖ్యంలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గురువారం ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి రథోత్సవం కన్నులపండువగా గ్రామ వీధుల్లో ఊరేగించారు. ఎంపీటీసీ సభ్యులు దేవరశెట్టి సత్యనారాయణ, పార్టీ నాయకులు పాలా గణపతి, దేవరశెట్టి రాంబాబు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మద్రే కృష్ణమూర్తి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సుపరిపాలన కావాలంటే జగనన్నే రావాలి

తణుకులో ఆత్మీయ సమావేశంలో మంత్రి కారుమూరి



తణుకులో 8వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి కారుమూరి



తణుకులో 8వ వార్డులో ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: పేదల పెన్నిధిగా పారదర్శకంగా అందిస్తున్న సంక్షేమంతో జనం గుండెల్లో జగన్ కొలువుతీరారని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు 8వ వార్డు కొండాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో గురువారం పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలకు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమాన్ని సృష్టించి పారదర్శకంగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకే జమచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రతి ఇంట్లోను తమ బిడ్డగా సాకుతున్నారని స్పష్టం చేశారు. మహానేత వైఎస్సార్ ఫొటోతో పాటు నా ఫొటో కూడా ప్రజల ఇళ్లలో ఉంటే చాలన్న సీఎం జగన్ మాటలను ప్రజలు నిజం చేస్తున్నారని అన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు మాట్లాడుతూ మీకు ఏ ప్రభుత్వ హయాంలో మంచి జరిగిందో ఆలోచించుకోవాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. మీ కుటుంబానికి మంచి జరిగితేనే నాకు అండగా నిలబడండి అని ఇంతవరకు ఏ రాజకీయ నేత చెప్పిన సందర్భం లేదనే విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యవిభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దాట్ల సుందరరామరాజు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, కాపు సంఘ అధ్యక్షుడు వంటిద్దు ఈశ్వరప్రసాద్, 8వ వార్డు నాయకులు చింతాడ సంజీవరావు, పూడి శంకరం, పంచాతి నాగరాజు, ధర్మిరెడ్డి సురేష్, కోళ్ల హరికృష్ణ, ధర్మిరెడ్డి రంగ, పేడాడ రమేష్, తమ్మినేని రాము పాల్గొన్నారు.

ప్రతి గడపలోను సాదర స్వాగతాలే

ఎన్నికల ప్రచారానికి వైఎస్సార్ సీపీ జెండాతో వెళ్తుంటే ప్రతి గడపలోను సాదరంగా స్వాగతిస్తున్నారని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు 8వ వార్డు వెలమ సంఘ భవనం ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడారు. జగనన్న అందిస్తున్న సంక్షేమంతోనే మేము సంతోషంగా జీవిస్తున్నామని ప్రజలు చెబుతుంటే చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వం వచ్చిన రోజు నుంచి ప్రజల్లోనే ఉన్న మాపై ప్రజాభిమానం మెండుగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ, 8వ వార్డు నాయకులు కుడుపూడి చంద్రరావు, సప్పా శ్రీనివాస్, తోకల చంద్రకళ, పార్టీ నాయకులు సుద్దుల పాండు, డీజే అమూల్యారావు, బోడే గోపి, తాటిపర్తి వాసు, సామంతుల అప్పారావు, ఉండ్రాజవరపు గీత, టి.శకుంతల, బెజ్జవరపు హేమశ్రీ, గారపాటి సత్యనారాయణ, మండ సూరిబాబు, కర్రి గంగాధర అప్పారావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు



రేలంగిలో పార్టీ కండువాలు వేస్తున్న మంత్రి కారుమూరి

ఇరగవరం: తణుకులో జరిగిన కూటమి సభ కనీసం గ్రామంలో వైఎస్సార్ సీపీ నిర్వహించే సభకు వచ్చే జనం కూడా రాలేదని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఇరగవరం మండలంలోని రేలంగి శివారు కేతావారి పాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి అనంతరం రేలంగి గ్రామంలో శెట్టిబలిజ, గౌడ కులస్తుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.అనంతరం గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన నుంచి వచ్చిన 150 మంది కుటుంబాలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, సర్పంచ్ చేబ్రోలు స్వరాజ్యం, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులుపు అనీల్, పులుపు సునీల్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వీరమల్లు ఫణీంద్రకుమార్, ఉప సర్పంచ్ పులుపు అక్కమాంబ, వడ్డి మార్కండేయులు, పెద్దిరాజు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక రంజాన్



తణుకు టౌన్: ప్రార్థనలో పాల్గొన్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



పెంటపాడు: కె. పెంటపాడు జామియా మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



అత్తిలి: మసీదులో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలు



తణుకు అర్బన్: రంజాన్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఐక్యవేదిక నాయకులు

తణకు అర్బన్: సామాజిక ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. తణుకు జెడ్పీ బాయ్స్ హైస్కూల్ ఎదురుగా ఉన్న వల్లూరి వారి వీధిలో నిర్వహించిన వేడుకలో ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు, న్యాయవాది పాట్ల సురేష్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతి ఏటా వినాయకచవితి, క్రిస్మస్, రంజాన్ పండుగలను అన్ని మతాలవారు కలిసి నిర్వహిస్తున్నామని చెప్పారు. కులం, మతం బేధాల్లేకుండా అన్నదమ్ముల్లా జీవించడమే సామాజిక ఐక్యవేదిక ఉద్దేశ్యమని అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరుడు ఇర్ఫాన్ చేతులమీదుగా కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో వీడిటి శ్రీను, రమేష్, వల్లూరి శ్రీరామ్, చిన్నబుజ్జి, కనకం, సామాజిక ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

ప్రపంచ మానవళి సుఖ శాంతులతో వర్ధిల్లాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): ప్రపంచ మానవళి సుఖ శాంతులతో వర్ధిల్లాలిఅని మసీద్ ఇమామ్ మౌలానా మొహమ్మద్ అన్వర్ ఖాసిమి అన్నారు. పట్టణంలోని పెద్ద మసీద్ మస్జిదే హనఫియా ఈద్గా మైదానంలో గురువారం ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈద్ ప్రార్థనలు జరిగాయి. ప్రార్థనలు అనంతరం పెద్దలు, యువకులు, పిల్లలు ఆలింగనాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇమామ్ మాట్లాడుతూ ముప్ఫై రోజులు పాటు ఉపవాసాలు, ప్రార్థనలు చేయడం ద్వారా అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరు పొందినట్లు చెప్పారు. మసీద్ అధ్యక్షుడు షేక్ రఫాత్, కార్యదర్శి సర్దార్ ఖాన్, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె నౌషాద్ మొహిద్దీన్, పెద్దలు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ఈదుల్ ఫితర్

పెంటపాడు: ముస్లింల పవిత్ర పండుగ ఈదుల్‌ఫితర్‌గా పిలిచే రంజాన్‌ను గురువారం మండలంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. నెల రోజులు ఉపవాసం అనంతరం ఈ పండుగను ముస్లీంలు ఘనంగా నిర్వహించారు. కె. పెంటపాడు, పెంటపాడు, వల్లూరుపల్లి, మీనవిల్లూరు, తదితర ప్రాంతాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మసీదుల్లో ప్రత్యేక సమాజ్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

అత్తిలి: ముస్లింల పవిత్రదినం రంజాన్ సందర్భంగా అత్తిలి మసీదు, ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు పరస్పరం రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉపవాస దీక్షలు విరమించి మసీదులో ప్రార్ధనలు జరిపారు. హిందువులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మసీదు గౌరవ అధ్యక్షుడు మహ్మద్ అబీబుద్దీన్, ముతవల్లి హుస్సైన్, కార్యదర్శి షేక్ ఖాజావలి, సంయుక్త కార్యదర్శి షేక్ మొహియుద్దీన్, ఉపాధ్యక్షుడు అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పాటుపడే నాయకులకు అల్లా దీవెనలు కావాలి

తణుకు టౌన్: రంజాన్ వేడుకల సందర్భంగా తణుకులోని వివిధ మసీదుల్లో ముస్లీంలు ప్రత్యేక సమాజు కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం తణుకు పాతూరులోని ఈద్గా మైదానంలో జరిగిన రంజాన్ వేడుకలలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంత్రి కారుమూరి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం రంజాన్ వేడుకలను ప్రతీ ఒక్కరూ ఆనందోత్సహాలతో జరుపుకోవాలని కోరారు.

ప్రజాగళంలో ప్రజల్లేక గళమే మిగిలింది

- తగ్గిన టీడీపీ జోష్
- బేజారైన జనసేన క్యాడర్
- సందడి లేని ప్రజాగళం



తణుకు ప్రజాగళంలో జనసేన ఇన్‌చార్జ్ విడివాడ సానుభూతిపరులు ప్లకార్డులతో నిరసన దృశ్యం



ప్రజాగళం సభాస్థలి ప్రాంతంలో టీడీపీ నాయకుల తాకిడికి ఒరిగిపోయిన ట్యాక్సీ స్టాండ్ షెడ్డు

తణుకు అర్బన్: పట్టణంలో కూటమి నేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాగళం సభలో ప్రజల్లేక గళమే మిగిలిందంటూ ప్రజలు చెప్పుకుంటున్నారు. ప్రజలు పూర్తిస్థాయిలో హాజరుకాకపోయినా చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు పోటాపోటీగా ఒకరినొకరు పొగుడుకోవడంతో ఉన్న వారు సైతం తలలు పట్టుకున్నారు. తణుకులో ఈనెల 10వ తేదీన నిర్వహించిన ప్రజాగళం సభ సాయంత్రం 4 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ లిద్దరూ హెలీకాప్టర్‌లో సమయానికి తణుకు పాలిటెక్నిక్ కళాశాలకు చేరుకున్నారు. అయితే పాలిటెక్నిక్ కళాశాల నుంచి సభాస్థలికి చేరుకునేందుకు అరకిలోమీటరు మేరలో జనం తాకిడి లేకుండా పోయింది. చంద్రబాబు సభలకు జనం రాకపోవడం అందరికీ తెలిసిన విషయం అయినప్పటికీ జనసేన అభ్యర్థి పోటీలో లేకపోయినా జనం రాక కోసం పవన్ కల్యాణ్‌ను చంద్రబాబు కూడా పెట్టుకుని తీసుకువచ్చారు. అయినప్పటికీ కళాశాల, సభాస్థలి వద్ద మాత్రమే కొద్దిపాటి జనం ఉండడం, రోడ్డు పొడవునా ఖాళీగా ఉండడంతో సుమారుగా గంటపాటు కళాశాల ప్రాంగణంలోనే ఉండిపోయారు. చివరికి ఉన్న జనంతోనే సరిపెట్టుకునే పరిస్థితుల్లో చంద్రబాబు, పవన్ ప్రయాణిస్తున్న వాహనం కూడా జనం పరిగెత్తుకు రావాల్సి వచ్చింది. అయితే గతంలో వారాహి యాత్రలో భాగంగా పవన్ తణుకు వచ్చినప్పుడు జనసేన కార్యకర్తల్లో ఉన్న జోష్ నేడు కనిపించకపోవడం ప్రజానీకాన్ని ఆశ్చర్యపరిచింది. ఇంతలోనే ఇంతమార్పా అనే విధంగా చర్చనీయాంశంగా మారింది. మూడు పార్టీలకు సంబంధించిన సభ అయినప్పటికీ ఆశించిన స్థాయిలో జనం సభకు తరలి రాకపోవడంతో టీడీపీ నేతలు తలలు పట్టుకునే పరిస్థితి ఎదురైంది. యువత సైతం కేరింతలు కొడుతూ వాహనాలపై తిరిగిన దాఖలాలు కూడా ఎక్కడా లేకుండా పోవడంతో తణుకులో కూటమికి బీటలు వారాయని ప్రజానీకం జోరుగా చర్చించుకుంటున్నారు. దీనికి తోడు వారాహి యాత్రలో జనసేన ఇన్‌చార్జ్ విడివాడ రామచంద్రరావుకు గతంలో సీటివ్వలేకపోయానని ఈ సారి తప్పనిసరిగా విడివాడను గెలిపించాల్సిందిగా కోరిన పవన్ కల్యాణ్ విడివాడకు సీటు ప్రకటించకపోవడంతో విడివాడ సానుభూతిపరులు సభ ముందు విడివాడకు జరిగిన అన్యాయంపై ప్లకార్డులు ప్రదర్శించగా టీడీపీ నాయకులు అడ్డుకున్నారు.

టాక్సీ స్టాండ్ షెడ్డును కూల్చేసిన ప్రజాగళం..

తణుకు రాష్ట్రపతి రోడ్డులో ప్రజాగళం వేదిక ప్రాంతంలో ఉన్న శ్రీహనుమాన్ టాక్సీ స్టాండ్ షెడ్డును ప్రజాగళానికి వచ్చిన టీడీపీ, జనసేన వర్గాల తాకిడికి కూలిపోయింది. రోడ్డుపైనే ట్యాక్సీలు పెట్టుకుని షెడ్డులో ఉండే టాక్సీ డ్రైవర్లు నీడ కోల్పోవాల్సి వచ్చింది.

ఇంటింటా తిరుగుతూ...ఓట్లు అభ్యర్థిస్తూ...



అత్తిలి: పాలిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మండల వైఎస్సార్ సీపీ నాయకులు



తణుకు టౌన్: వేల్పూరులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అత్తిలి: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అన్నారు. గురువారం అత్తిలి మండలం పాలి గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పైబోయిన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి కుటుంబం ఈప్రభుత్వ హయాంలో సంక్షేమ లబ్ధి పొందారని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజలు ఆర్థికాభివృద్ధిసాధించేవిగా ఉన్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా కారుమూరి నాగేశ్వరరావు, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకుని ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, ఇన్‌చార్జ్ ఎంపీపీ సుంకర నాగేశ్వరరావు, అత్తిలి ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, అత్తిలి పట్టణ అధ్యక్షుడు పోలినాటి చంద్రరావు, బీసీసెల్ అధ్యక్షుడు రంభ సూరిబాబు, బూత్ కన్వీనర్ల అధ్యక్షులు గారపాటి నాగరాజు, సేవాదళ్ అధ్యక్షులు కంకటాల సతీస్, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు ఆకుల పండుస్వామి, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు పొన్నమళ్ల సంపదరావు, జిల్లా ఎస్సీసెల్ కార్యదర్శి సబ్బితి రాజేష్, జిల్లా డాక్టర్స్ విభాగం కార్యదర్శి ఇల్లూరి సంపదరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కేతా రఘురాం, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, యడ్లపల్లి దుర్గారావు, ఇంజే రమేష్, ఉపసర్పంచ్ హనుమంతరెడ్డి, నల్లమిల్లి బాలాజీ రెడ్డి, బలిజేపల్లి భాస్కరరావు, నిమ్మన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వేల్పూరులో ఇంటింటి ప్రచారం

తణుకు టౌన్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయాన్ని కోరుతూ తణుకు రూరల్ మండలం వేల్పూరు గ్రామంలో గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ ఐశెట్టి శేషుకుమారి, గ్రామ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, ఏఎంసీ డైరెక్టర్ బండి పార్వతి, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపకుడు మహాత్మా జ్యోతి రావు పూలే



తణుకులో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సుబ్బారావు తదితరులు



పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



తాడేపల్లిగూడెం(టీఓసీ): పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీసీ నాయకులు



పూలే జయంతిలో మాట్లాడుతున్న మంగరాజు

తాడేపల్లిగూడెం (టీఓసీ): సమ సమాజ స్థాపకుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. పూలే జయంతి సందర్భంగా గురువారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ అందరూ చదువుకోవడం ద్వారా ఆర్థిక అసమానతలు తొలగి సమ సమాజం స్థాపించవచ్చునని పూలే ఆచరించి నిరూపించారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన జీవితాన్ని అంకితం చేశారన్నారు. సామాజిక న్యాయానికి పూలే పునాదులు వేశారని, అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సామాజిక న్యాయం పాటిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్వా డెవలప్మెంటు అథారిటీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడు, ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, విజయవాడ కనకదుర్గమ్మ, దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు చెన్న జనార్దన్‌రావు, శ్రీ శైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు కొట్టు నాగేంద్ర, కొలుకులూరి ధర్మరాజు, బొద్దాని శ్రీనివాస్, కారింకి వీర్రాజు, కైగాల శ్రీనివాసరావు, రంగబాబు, మిద్దె ఆదినారాయణ, వట్టి బుజ్జి, కొత్తపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

తణుకు అర్బన్: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తణుకు రాష్ట్రపతి రోడ్డులోని పూలే విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు మాట్లాడుతూ బీసీల ఆరాధ్య దైవం జ్యోతిరావు పూలే సాంఘిక మార్పు పెంపొందించడంలో ఆయన సఫలీకృతుత దయ్యారని అన్నారు. అంటరానితనం, కులవ్యవస్థ వంటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే అన్నారు. నేటి రోజుల్లో పూలేను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు పిల్లి సూరిబాబు, సామంతుల అప్పారావు, తాటిపర్తి వాసు, సప్పా బలరామకృష్ణ, గెద్దాడ శ్రీకాంత్, బెజ్జవరపు సాక్షి, కుడుపూడి చంద్రరావు, డీజే అమూల్యారావు, చింతన్న, డోలా సింహాద్రి, పొట్ల సురేష్, జంగం ఆనంద్‌కుమార్, అనపర్తి జయరాజు, కత్తుల జెస్‌పాల్, రమేష్‌బాబు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే 197వ జయంతి

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు అడ్డాల నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం స్థానిక రైల్వే స్టేషన్ సెంటర్ పూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఆయన జీవిత విశేషాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు చిటికెన ప్రసాద్, చింతకాయల సత్యనారాయణ భోగిల్లి రాంబాబు, పసుపులేటి శ్రీనివాస్, పెనుగొండ ఆంజనేయులు, నక్క వాసు, భూషణం, రాజేష్, దస్తగిరి, కాశీ, జగదీష్, అడ్డాల సత్యనారాయణ పాల్గొన్నారు.

పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ చీకటిమిల్లి మంగరాజు తెలిపారు. గురువారం స్థానిక బస్సు స్టాండ్ వద్ద పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మంగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు ఎన్నో సంక్షేమాలు అమలు అవుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, శ్రీనివాస్ యాదవ్, ఎ.నరసింహారావు, జ్ఞాన్‌రాజు పాల్గొన్నారు.

పూలే జీవితం ఆదర్శనీయం

పూలే జీవితం ఆదర్శనీయమని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ డివిజన్ కమిటీ సభ్యులు రొక్కాల నాగబుజ్జి అన్నారు. ఆదర్శ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి రొక్కాల ఆశీర్వాదం అధ్యక్షతన గురువారం పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిరణ్మయి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అత్తిలిలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



అత్తిలిలో జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అత్తిలి: అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అన్నారు. అత్తిలి కెనాల్‌రోడ్డులో ఉన్న జ్యోతిరావుపూలే విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, అత్తిలి పట్టణ అధ్యక్షుడు పోలినాటి చంద్రరావు, బీసీ సెల్ అధ్యక్షుడు రంభ సూరిబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు చిటకన వెంకట్రావు, కాసగాని అబ్బులు, దిరిశాల నాగబాబు పాల్గొన్నారు.